క్లుప్తంగా

నేడు ముగ్గుల పోటీలు

కల్వకుర్తి టౌన్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కమిషనర్ అక్రిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రగతి దినోత్సవంలో భాగంగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 8 గంటలకు ముగ్గుల పోటీలు, 9 గంటలకు పాఠశాల నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు.

తహసీల్దార్‌కు సన్మానం

అమ్రాబాద్: పదర తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న తబితారాణిని గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలు కప్పారు. సన్మానించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు రమేష్‌యాదవ్, మల్లేష్ యాదవ్, అజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

లా పీజీ సెట్ ఫలితాల్లో 31వ ర్యాంకు

కొల్లాపూర్: తెలంగాణ లా పీజీ సెట్ ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. కొల్లాపూర్ పట్టణానికి చెందిన సంగిరెడ్డి హరిజ్యోతి గోపాల్‌రెడ్డిల కుమారుడు నిఖిల్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో 31వ ర్యాంకు సాధించాడు. లా కోర్సు హైదరాబాద్‌లో పూర్తి చేసుకున్న నిఖిల్ కుమార్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో పీజీ సెట్ ఎంట్రెన్స్ పరీక్ష రాశాడు. పీజీ సెట్‌లో మంచి ర్యాంకు రావడంపై నిఖిల్‌కుమార్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్‌ఐకి సన్మానం

చారకొండ: మండలంలో ఎస్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన కల్యాన్ రావుకు మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐ రవి, వారితో పాటు పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.

రోడ్డు పనులు ప్రారంభం

ఉప్పునుంతల: మండలంలోని రాయిచెడ్‌లో గురువారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ బాలింగం యాదవ్, ఎంపీటీసీ బూరం మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రత్యేక శ్రద్ధతో గ్రామానికి సీసీ రోడ్ల కోసం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.30 లక్షలు, దేవాలయం అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. ఆ నిధులతో వీధుల వెంట దాదాపుగా 800ల మీటర్లు సీసీ రోడ్లు వేస్తున్నామని చెప్పారు. వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు నిరంజన్ యాదవ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యం

కొల్లాపూర్: పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి వెల్లడించారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోని 7వ వార్డులో ఆమె పర్యటించారు. వార్డులో డ్రైయినేజీ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. మున్సిపల్ కమిషనర్ రాజయ్య, డాక్టర్ రాముడుయాదవ్, ఏఈ విద్యాసాగర్ రెడ్డి, మన్నెం తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



మన్ననూర్: అమ్రాబాద్ మండలం సార్లపల్లి, కుడిచింతలబైలు గ్రామాలకు చెందిన సుమారు 40 మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులతో పాటూ ఆ పార్టీకి రాజీనామాలు చేసి డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొంత కాలంగా బీఆర్‌ఎస్‌లో పనిచేస్తున్న తమకు ఎమ్మెల్యే విధి, విధానాలు, విపరీత పోకడలు నచ్చడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హరినారాయణ, ఎంపీటీసీ శ్రీనివాసులు, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

వెల్దండ: మోడల్ హైస్కూల్ ద్వారా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జాయింట్ డైరెక్టర్ సరోజినిదేవి పేర్కొన్నారు. గురువారం వెల్దండలోని ఆదర్శ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రిజిస్టర్, పాఠశాల ఆవరణ పరిశీలించారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని వారికి సలహాలు, సూచనాలు చేశారు. కార్యక్రమంలో మంజరి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

'ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం'

లింగాల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం అందించనున్నామని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులతో ఏర్పాటు చేసిన వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీతో పాటు అడవి బిడ్డల పోడు భూములన్నింటికీ పట్టాలు అందిస్తామన్నారు. కొత్త నాగేశ్వర్‌రావు, ఎంపీపీ లింగమ్మ, శ్రీనివాస్ రాథోడ్, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పల్లెప్రగతితో గ్రామాలు అభివృద్ధి

నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో పల్లెప్రగతి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లోని వైకుంఠధామం, ఇరిగేషన్ షెడ్, డంపింగ్ యార్డులు, పల్లెప్రకృతి వనాలను సందర్శించి వాటి బాగోగులను పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీ కార్మికులు రికార్డులు చదివి వినిపించారు. పంచాయతీ కార్మికులకు బూట్లు, దుస్తులు పంపిణీ చేశారు.

గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

పల్లెప్రగతితో రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని బెక్కరలో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు.

పల్లెప్రగతితో గ్రామాల అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆర్డీఓ పాండునాయక్ అన్నారు. అచ్చంపేట మండలంలోని నడింపల్లిలో పల్లెప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ర్యాలీగా పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, క్రీడాప్రాంగణం, నర్సరీలను సందర్శించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించి దుస్తులు, ప్రశంసాపత్రాలు అందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధే నా ధ్యేయమని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్రాబాద్ మండలంలోని తిర్మలాపూర్(బీకే)లో నిర్వహించిన పల్లెప్రగతి దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నావంతు బాధ్యతగా కృషి చేస్తున్నానని వివరించారు.



బెక్కరలో ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

• కొల్లాపూర్‌లోని అన్ని శాఖల ఉద్యోగస్తులు, ప్రజలు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ హనుమనాయక్ సింగోటంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పల్లెప్రకృతి వనాలు

డంపింగ్‌యార్డులను నిర్మించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తిమ్మాజిపేట మండల ప్రత్యేక అధికారి గోవిందరాజులు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తిమ్మాజిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో తెలంగాణ పల్లెప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

పీజీ కళాశాలలో ముగ్గుల పోటీలు

కొల్లాపూర్‌లోని ప్రభుత్వ పీజీ కళాశాలలో గురువారం ముగ్గులు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్కోపోలోనియస్ మాట్లాడారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడుతాయన్నారు.

– 'సాక్షి' నెట్‌వర్క్



ఉప్పునుంతలలో జాతీయ జెండావిష్కరణ



నడింపల్లిలో సన్మానిస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్



మన్ననూర్‌లో పారిశుద్ధ్య కార్మికులతో సర్పంచ్



దోమలపెంటలో..



తిమ్మాయిపల్లిలో జీపీ కార్మికులకు సన్మానం



సూరాపూర్‌లో..



పెద్దూరులో జెండాను ఎగురవేస్తున్న శైలజ



యాదిరెడ్డిపల్లిలో ..



శ్రీపురంలో..



బైరాపూర్‌లో..



బావాయిపల్లిలో..



కొల్లాపూర్‌లో..



గౌరారంలో..



మంచాలకట్టలో..

కుష్టు రహిత సమాజానికి కృషి



కల్వకుర్తిలో వివరాలు తెలుసుకుంటున్న సంతోషీ

కల్వకుర్తిరూరల్: సమాజాన్ని కుష్టు రహిత సమాజంగా తీర్చిదిద్దుదామని డాక్టర్ సంతోషీలత అన్నారు. గురువారం మండలంలోని తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో చర్చించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుష్టు సోకిన వారిని చిన్నచూపు చూడకూడదని డాక్టర్ సంతోషీలత చెప్పారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, లోకేందర్, నర్సింహరెడ్డి, వెంకటయ్య, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: కుష్టు రహిత సమాజం కోసం రాష్ట్ర శాంపిల్ సర్వే కం అసెస్మెంట్ యూనిట్ వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మండలంలోని పాలుమూరులో హెల్త్ సిబ్బంది, ఆశాకార్యకర్తలు నిర్వహించే లెప్రసీ సర్వేను తనిఖీ చేశారు. ఇంటింటా కుష్టు లక్షణాలను అడిగి తెలుసుకున్నారు. 182 ఇళ్లలో నిర్వహించిన సంబంధిత రికార్డులను పరిశీలించారు. వ్యాధిపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది లోకధర్, నర్సింహరెడ్డి, అరుణ, వైద్యాధికారి సంతోష్ అభిరాం, సుకుమారెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

పెంట్లవెల్లి: బడిబాటలో భాగంగా కొండూరులో గురువారం ఆ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు పలువురు ప్రజాప్రతినిధులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్, సింగిల్‌విండో చైర్మన్ విజయరామారావు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చక్కటి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ క్లాసులు వంటి వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, విజయరామారావు, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా విద్యార్థుల నమోదు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత పాఠశాలల్లో నమోదు చేసుకోవడం కోసం ముమ్మరంగా పర్యటిస్తున్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సత్యం, వెంకటేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు సీతారాం నాయక్ గుంతకోడూరు, అల్లాపూర్ గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులను గుర్తించి వారందని పాఠశాలలో నమోదు చేసుకోవడం కోసం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.



గుంతకోడూరులో పాఠశాల నమోదుకు ఎంపిక చేసిన విద్యార్థులు

కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో సమీక్ష



మాట్లాడుతున్న ఎంఈఓ రామారావు

అచ్చంపేట రూరల్: ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులు పాఠశాలకు గైర్హాజరైతే చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ ఎంఈఓ రామారావు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గోవర్ధన్‌రెడ్డి, అర్జునయ్య పాల్గొన్నారు.

పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

లింగాల: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద గురువారం ఎంఈఓ ఎస్.చంద్రుడు మండలంలోని లింగాల, అంబటిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లకు, లింగాల కేజీబీవీ, శాయిన్‌పేట యూపీఎస్ పాఠశాల హెచ్‌ఎంలకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ నెల 20న విద్యా దినోత్సవం రోజు విద్యార్థులకు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీతో పాటు యూనిఫాం పంపిణీ చేయాలని ఎంఈఓ సూచించారు. హెచ్‌ఎంలు శేఖర్, తాహెర్ పాష, గణేష్‌కుమార్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఆరోగ్యం

కల్వకుర్తి రూరల్: ధ్యానంతో నాడీమండలం, ఆత్మశుద్ధి జరుగుతుందని పిరమిడ్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎల్లికట్టలో ప్రజలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. మధుసూదన్ రెడ్డి, జంగయ్య, శ్రీనివాస్, మణికంఠ, ఆంజనేయులు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండ: ధ్యానం చేయడంతో ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి అన్నారు. గురువారం మాదారం, రాచాలపల్లి గ్రామాల్లో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ధ్యానం చేయడంతో కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, పద్మ, జంగయ్య, శ్రీనివాస్, తేజస్విని, మణికంఠ, ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



మాదారంలో మాట్లాడుతున్న ప్రచారకర్త

నవజాత శిశువు మృతిపై విచారణ

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని సీహెచ్‌సీలో నవజాత శిశువు మృతిపై డీసీహెచ్‌ఎస్ రమేష్ చంద్ర విచారణ చేపట్టారు. గురువారం ఆస్పత్రికి చేరుకున్న అతను ఆస్పత్రి సూపరింటెండెంట్ శివరాం, వైద్యులతో సమావేశమై వారందరితో సంఘటనపై వివరాలు సేకరించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు పలు వివరాలపై ప్రాథమిక రిపోర్టును తయారు చేసి అందజేస్తామని తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో తిరుగుతూ.. రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఎవరికైనా ఇబ్బందులు ఉన్నా.. రోగులకు అందించే సేవలో ఏవైన సలహాలు, సూచనలు ఉన్నా.. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో వేయాలని రోగులకు సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వైద్యులకు పలు సూచనలు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

వెల్దండ: మండలంలో మన ఊరు– మన బడి ద్వార ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలను గురువారం మన ఊరు– మన బడి జిల్లా కోఆర్డినేటర్ నూరుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొట్ర, వెల్దండ, తదితర పాఠశాలల్లో తనిఖీ నిర్వహించారు. పాఠశాలల్లో పనుల పురోగతి, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన తదితర వాటిని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత దుస్తులు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు తదితర వాటిని గ్రామస్తులకు వివరించాలన్నారు. శోభన్‌బాబు, లక్ష్మణ్‌నాయక్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నిస్వార్థపరుడిపై బీజేపీ ఐటీ దాడులు

కందనూలు: ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై ఐటీ దాడులు చేసి పొలిటికల్ బ్లాక్ మెయిల్ చేస్తున్న బీజేపీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి అన్నారు. ప్రజల మనసు గెలవాలంటే ప్రేమగా ఉండాలే.. తప్పా కక్ష సాధించేందుకు ప్రయత్నిస్తే ఈ చైతన్యవంతమైన తెలంగాణ నేల సహించదని పేర్కొన్నారు. వ్యాపారంలో ఎమ్మెల్యే మర్రి సంపాదించిన డబ్బు పేద ప్రజలకు ఉపయోగించాలనే ఉద్దేశంతో తన తండ్రి పేరుతో, ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్‌ను ప్రారంభించి, నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేద ఆడబిడ్డలకు అండగా ఉంటూ వారికి అంగరంగ వైభవంగా సామూహిక వివాహాలు చేసిన ఏకైక వ్యక్తి మర్రి జనార్దన్‌రెడ్డి అని చెప్పారు. అలాంటి వ్యక్తిని రాజకీయంగా ఎదుర్కోలేక ఐటీ దాడులు చేయడం పిరికిపంద చర్య అని అన్నారు,

నాయకుల సంతాపం

చారకొండ: మండల కేంద్రానికి చెందిన కేశగోని బాల్‌నారాయణ గౌడ్(50) పది రోజుల కిందట తాటిచెట్టు పైనుంచి పడి అనారోగ్యానికి గురయ్యాడు. హైదరాబాద్‌లో చికిత్స పొందాడు. వారి నివాసంలో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి, అమ్రాబాద్ జెడ్పీటీసీ సభ్యురాలు చిక్కుడు అనురాధ మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వెంకట్ గౌడ్, బాల్‌రాం గౌడ్, మహేష్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

చారకొండ: అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గురువారం మండలంలో రూ.3 కోట్లతో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. సారగట్ల మైసమ్మ దేవాలయం రూ.75 లక్షలు, కాటమయ్య, వెంకటేశ్వర, పోచమ్మ, ఈదమ్మ, ఎల్లమ్మ దేవాలయాలకు రూ.కోటి, కేజీబీవీ పాఠశాల ప్రహరీకి రూ.20 లక్షలు, మినీ ఫంక్షన్ హాల్ రూ.50 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి పలు అభివృద్ధి పనులకు మొత్తం రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. మండలం అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ.. సంక్షేమ ఫలాలను అమలు చేపస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం విద్య, వైద్యం, అభివృద్ధిలో ముందుంటుందని అన్నారు. జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్, వైస్ ఎంపీపీ బక్కమ్మ, సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్, యాదయ్య గౌడ్, రవీందర్, వెంకటయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నాగర్‌కర్నూల్ రూరల్: అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం మంతటిలో ప్రజా సమస్యలపై ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి మాట్లాడారు. ఒకే కుటుంబంలో ఎక్కువ మంది చిన్న ఇళ్లలో ఉంటున్నారని, పెళ్లిలు అయిన వారు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో కొన్ని గ్రామాల్లో ఇళ్లు నిర్మించినప్పటికీ వాటిని పంపిణీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు అశోక్, వెంకటయ్య, రాములు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ వలంటీర్ల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

అచ్చంపేట రూరల్: ఆర్టీసీ కార్మికులుగా వివిధ కేటగిరీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరూ హెల్త్ వలంటీర్ల సేవలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఆర్టీసీ డీఎం రాజశేఖర్ కార్మికులకు సూచించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు గానూ తార్నాక ఆస్పత్రి నుంచి అందజేసిన వైద్య పరికరాలతో ఆర్టీసీ డిపో ఆవరణలో అధికారులు, సిబ్బంది సమక్షంలో డీఎం చేతుల మీదుగా ఆరోగ్య పరీక్షలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తనదైన ప్రత్యేక ఆలోచనలతో కార్మికులకు డిపో ఆవరణలోనే హెల్త్ చెకప్ సదుపాయాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఆఫీస్ సూపరింటెండెంట్ పీటీ కుమార్, జేఆర్ రెడ్డి, చంద్రయ్య, నారాయణ, ఇందిరమ్మ, నాగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కొల్లాపూర్: ఎన్టీఆర్ చౌరస్తాలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి దివ్యాంగులు పాలాభిషేకం చేశారు. దివ్యాంగుల పింఛన్‌ను పెంచడాన్ని స్వాగతిస్తూ.. వారు ఈ కార్యక్రమం చేపట్టారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాశన్న, బాలస్వామి, మాధవి, సలీమ్, శేఖర్ తదితరులున్నారు.

లింగాల: మండల కేంద్రంలో గురువారం దివ్యాంగుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మండలంలోని దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. ఆవంచ దేవేందర్, ఎండీ జబ్బార్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తప్పనిసరి చేయడాన్ని విరమించుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్: కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన యూడీఐడీ కార్డు తప్పనిసరి నిర్ణయాన్ని విరమించుకోవాలని దివ్యాంగుల జాతీయ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి పుల్జాల బాలీశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా దివ్యాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలకు యూనిక్ డిజబులిటీ ఐడీ కార్డు తప్పనిసరి చేయాలనే ఆలోచనలతో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తి రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ప్రధానంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాసమ్మ, శివలీల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి అంగన్‌వాడీ ఉద్యోగల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ నెల 16 నుంచి నిర్వహించే జీపు యాత్ర వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, అంగన్‌వాడీ ఉద్యోగులు, జయమ్మ, భాగ్యమ్మ, వెంకటలక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.